# నాణానికి అటూ ఇటూ

సుస్మితా రమణమూర్తి



అయిదు పైసల నాణెం గాలిలో గిర్రున ఎగరేసి అది నేలమీద పడీ పడగానే అరిచేయి దాని మీదుంచి 'బొమ్మయితే నాది, బొరుసైతే నీదిగా అనేవాడు 'బాచి' అనే భాస్కర్ చిన్నప్పుడు ఆటల్లో. తను అన్నట్లుగా చెయ్యి అడ్డం తియ్యగానే మూడు సింహాల బుర్రతో దర్శన మిచ్చేది అయిదు పైసల నాణెం.

అది చిన్నప్పటి సంగతి.

బాచి ఇప్పుడు పాతికేళ్ళ యువకుడు.

'బి కామ్' డిగ్రీతో మూడేళ్ళ నుంచీ ఒక పెద్ద కంపెనీలో చిరుద్యోగిగా ఉంటున్నాడు. ఇప్పుడు కాకున్నా ఎప్పటికైనా మంచి ఉద్యోగం దొరక్క పోతుందా అన్న ధీమాతో సమయం కోసం వేచి ఉన్నాడు.

గోపీ బాచిలాగే అదే కంపెనీలో చిరుద్యోగి. ఇంటర్వ్యూల ద్వారా ప్రారంభమైన వీరి స్నేహం ఆ కంపెనీలో చిరుద్యోగులుగా మారిన తరవాత స్థిర పడిందని చెప్పొచ్చు.

బాచి ప్రతి చిన్న విషయం మనసులో ఉంచుకో కుండా గడగడా వాగేసే తత్త్వం గలవాడు. ప్రతి విషయాన్ని తేలిగ్గా తీసుకుంటాడు. లైఫ్ ఈజ ఓన్లీ ఫర్ ఎంజాయ్‌మెంట్ అంటాడు. ఇంకా చెప్పా లంటే ఏవిషయంగురించైనా మరీసెంటిమెంటల్‌గా ఆలోచించి బుర్ర పాడు చేసుకుని బాధ పడ్డం మూర్ఖుల లక్షణం! అలాంటి వాళ్ళను షూట్ చేసి పారెయ్యాలి అంటాడు.

గోపికి 'బాచి' లోని సూటిగా మాట్లాడే గుణం అంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టం మూలంగానే వారి మధ్య స్నేహం చోటు చేసుకుంది.

గోపీ మాత్రం మితభాషి. నిండుకుండ లాంటి వాడు. తనవిషయాలు అవసరమనుకుంటేనే ఎవరితో నైనా ప్రస్తావిస్తాడు. లేకుంటే అందరి విషయాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ తెలుసుకుంటూకూడా తన విషయాల నుగురించి మాత్రం కనీసం బాచి ముందుకూడా పెదవి విప్పడు. అవసరమైతే మాట్లాడతాడు.

గోపీ మెయిన్ రోడ్డులో ఉంటున్నాడు. తనను కలుసుకోవడానికి బాచి తప్పనిసరిగా రోజూ మెయిన్ రోడ్డు ఈ చివరనుంచి ఆ చివరి దాకా సర్వే చేస్తుం టాడు. ప్రతి సాయంత్రం గోపీ బాచి కోసం రాజగోపాల్ ఫోటో స్టుడియో దగ్గర ఎదురు చూస్తుంటాడు.

ఒక రోజు సాయంకాలం షికారుకి బయలు దేరాడు బాచి. పూర్ణామార్కెట్ దాటి మోతీమహల్ హోటల్ దగ్గరకు వచ్చేటప్పటికి చీరల్లో సిగ్గు రెపరెప లాడించుకుంటూ మిసమిస లాడుతూ గుసగుస లాడుకుంటున్నట్లు మాట్లాడుకుంటూ ఇద్దరమ్మాయిలు ఎదురుగా వస్తున్నారు.

మరీ దగ్గరైపోయిన కారణంగా వాళ్ళను, 'ఢీ' కొనాలో మరేం వేయాలో . . . తెలియక వేలకు పాతిన కర్రలా బిగుసుకు పోయాడు బాచి. అటొకరు, ఇటొకరు రాసుకుంటూ ఇసుక దిబ్బను దాటే నదీ పాయల్లాగ మళ్ళీ కలుసుకుని ముందుకి సాగి పోయా రిద్దరూ.

ఏ అమ్మాయి ఎక్కువగా తనను రాసుకుపోయిందో

గుర్తింనే లోగానే బిగుసుకు పోయిన కాళ్ళు వదలి పోయి ముందుకి వెళ్ళ గలిగాడు బాచి. ఇంకా అ విషయం గురించే ఆలోచిస్తూ ఫోటో స్టూడియో దగ్గర నిలుచున్న గోపీని కలుసుకున్నాడు బాచి.

బాచి భుజాన్ని తన భుజంతో మెల్లగా నెట్టి గోపి నవ్వుతూ అడిగాడు: "బాచీ" లక్కేమైనా ఈ మధ్య తన్నే సూచనలున్నాయా?"

"ఆ:! ఆ! ఇప్పుడిప్పుడే వచ్చే దారిలో ఢీక్కొంది. నవ్వేడు బాచి.

"నిజంగావా! ?"

"నువ్వడిగింది 'లక్' గురించే కదా? అదైతే నిజంగానే ఢీక్కొంది. కాని మంచిఉద్యోగానికి ఎలాంటి చాన్సూ రాలేదు."

"మన పరిభాషలో 'లక్' ఢీ క్కొనడం అంటే మంచి ఉద్యోగమే కదా? నువ్వు ఢీక్కొంది అంటే ఈ మధ్య వెళ్ళిన ఇంటర్వ్యూల ఫలితం తెలిసిం దను కున్నాను. ఇంతకీ ఉద్యోగం కాని ఆ 'లక్'ఏమిటో!" కుతూహలంగా అడిగాడు గోపి.

"ఇప్పుడు కాదురే! తరవాత చెబుతాగా!"

"పేరేజి సెటిలైందా ఏమిటి?"

"అదేం లేనులే!" అంటున్న బాచి ఇందాక్క



అమ్మాయిలు తన వేపే చూస్తూ రావడం చూసి ఆగిపోయాడు.

అందులో కుడి బుగ్గమీద పుట్టుమచ్చున్న అమ్మాయి ఎంతో బాగుందనుకున్నాడు. అదే సమయంలో ఆ ఇద్దరమ్మాయిల్లో పుట్టు మచ్చలేని అమ్మాయి ఆయిష్టంగా తన కేసి చూడ్డం తను గమనించనేలేదు.

"వాళ్ళను మరీ అంతిదిగా చూస్తున్నా వేంటి?" ఆశ్చర్యంగా అడిగాడు గోపి.

బాచి సుతారంగా నవ్వేశాడు.

తిరిగి వాళ్ళ వేపు చూసేలోగానే కుడి వేపున్న పక్క మేడలోకి దూరి మాయమై పోయాడు వాళ్ళు.

"ఇక్కడి వాళ్ళే నన్నమాట?" స్వగతంలా అను కున్నాడు బాచి. బాచి ప్రవర్తన గోపికి నచ్చలేదు.

ముందుగా హెచ్చరించాలన్న తలంపుతో అడిగాడు తన

"బాచీ! ముకుందంగారి పేరు నీకు తెలుసా?"

"నా కెలా తెలుస్తుంది? ఇంతకీ తనెవరు?"

"ఆయన సంగతి నీకు తెలియ: దన్న మాట! అయితే జాగ్రత్తగా విను. ఇప్పు డిలా ఉన్న పాళంగా నీ ని ద కారెక్కించేసి కోర్టులో నువ్వే కారుకి అడ్డం పడి ఆత్మహత్య చేసుకున్నావని నిరూపించేయగల ప్రజ్ఞాశాలి తను."

బాచి గోపి మాటల్ని పట్టించుకోలేదు.

"ఇంత వివరంగా నీకీ విషయం ఎలా తెలుసా? ఎందుకు తెలీదు? నివుఉంటున్నదిఈచుట్టు పక్కలేగా! పోనీ వాళ్ళు నీకు తెలుసా? తెలిస్తే నా క్కాస్త పరిచయం చేద్దూ!" సందేహంతో కూడిన ప్రశ్న సమాధానం అభ్యర్థన ఒకేసారి బాచి నోట్లోంచి వూడి పడ్డాయ్.

"నే నేం పరిచయం చేయనక్కర్లా! ఆ అమ్మా యిల వేపు మరో రెండు సార్లు వెకిలిగా చూడు. ఆయనే స్వయంగా వచ్చి నిన్నుపరిచయం చేసుకుం టాడు."

"ఎందుకని?"

"ఎందుకా? నేల ఎంత గట్టిగా ఉంటుందో నీక చూపించడానికి!"

"అబ్బా! అతనికి వాళ్ళంటే అంత ప్రేమన్న మాట?"

"అవును! వాళ్ళిద్దరూ ఆ ముకుందానికి రెండు నేత్రా ల్లాంటివారు. ఒకరికి కన్న తండ్రి, మరొకరికి తండ్రి కంటే ఎక్కువ, స్నేహితుని కూతురు. వారింట్లో ఉండి చదువుకుంటూంది."

"అయితే ఆ ప్రతిభావంతుని కూతురు పుట్టు మచ్చున్న అమ్మాయా, లేక."

"అవవోయ్! నీ పుట్టు మచ్చల పాండిత్యం!"

"అయితే ఎవ రెవరో తెలుసుకునే దెలా?"

"అసలు తెలుసుకోవడం దేనికో?"

బాచి మౌనం వహించాడు.

"ఎందుకైనా మంచిదని నాకు తెలిసింది చెబు తున్నాను. జాగ్రత్తగా విను. కాస్త పొట్టిగా ఉన్న అమ్మాయి ఆయన కూతురు. పేరు సునీత. ఇక రెండో అమ్మాయి గీత. గీత గీతలు ఏ నాడో స్థిరపడి పోయాయ్. ఆమె హృదయం ఒకరికి ఎప్పుడో అర్పితమై పోయింది."

"రేయ్ గోపీ! ఎప్పుడూ మాటికి ఓన్ అంటించు కుని ఉండే నీవె ఇంతిదిగా వాళ్ళ గురించి మాట్లాడు తున్నావంటే ఇందులో ఏదో లోగుట్టు ఉందనిపి స్తూంది. ఈ మధ్య నీవు ఎవరో అమ్మాయితో తిరుగుతున్నావని నాకు తెలియక పోలేదు. కొంప దీసి ఆ అమ్మాయి ఈఇద్దరిలో ఏ ఒక్కరో కాదు కదా!"

"ఆవవాయ్ నీ వూహాగానం! నీవు విన్నది నీ వూహాగానం నిజమా, అబద్ధమా? అన్న విషయం సమయం సందర్భం వచ్చినప్పుడువివరంగా చెబుతా కాని అంతవరకు ఈ విషయంలో నీ నోరు పారేసు కోకు." చికాగ్గా అన్నాడు గోపి. బాచి మౌనం వహించాడు.

* * * *

బాచికి రోజులు హుషారుగా దొర్లిపోతున్నాయ్. బాచిలోని మార్పు గోపికి స్పష్టంగా కనిపిస్తూంది. 'ఇది' పోయి పోయిఎక్కడ తేలుతుందో? అన్న అనుమా నంతో గోపి మనసులో బాధపడసాగాడు.

ఒక్క అమ్మాయిల 'వీక్‌నెస్' ని మినహాయిస్తే బాచి అన్ని విధాల మంచివాడే. తన లోని ఈ లోపాన్ని సవరించడానికి గోపి ఎప్పటి కప్పుడు ప్రయత్నం చేస్తున్నా లాభం లేకపోతూంది. ఉద్యోగం చేస్తు న్నాడు. అంతో ఇంతో జీతం తెచ్చుకుంటున్నాడు. ఏ పెళ్ళి కూతురికైనా వచ్చే సెర్పనాలిటీ ఉండికూడా ఎందుకీ పెధవ ఆలోచ నలు? శుభ్రంగా పెళ్ళి చేసుకోవచ్చుగా?

ఆలా గోపి అంతరంగంలో బాచి గురించి అను కుంటున్నా ఎప్పుడూ తొందరపడి తన మనసులోని మాటను బాచి చెవిలో వేయలేదు.

* * *

హుషారుగా ఈల వేసుకుంటూ నడుస్తున్న బాచికి ఎందుకో చిన్నప్పుడు తను 'తొమ్మాయితో వాది.' అంటూ ఎగరేసిన బాణాలు గుర్తు కొచ్చాయ్! మూడు సింహాల బుర్రలు కళ్ళ వెందా పోటు చేసుకున్నాయ్.

పదమూడో నంబరు బస్సు హారన్ భయంకరంగా వినిపించడంతో రోడ్డుకి ఆటు వెళదామనుకున్న బాచి కొన్ని క్షణాలు ఆగాడు. బస్సు వెళ్ళి పోయిన తరవాత అవే పెళ్ళి ముందుకి పోబోయి ఎదురుగా ఉన్న పుస్తకాల షాపులోకి అదే పనిగా చూస్తూండి పోయాడు. కుడి బుగ్గమీద పుట్టు మచ్చున్న అమ్మాయి మరెవరో పచ్చ రంగు సిల్కు లంగా అమ్మాయితో పుస్తకాల షాపులో ఉంది.

తనుకూడా షాపులోకి వెళ్ళాడు.

గోపి మాటలు గుర్తు తెచ్చుకుని పొట్టమ్మాయి అంటే కుడి బుగ్గ మీద పుట్టుమచ్చున్న అమ్మాయి సునీతని రెండో అమ్మాయ్ గీతని గ్రహించాడు.

సునీత దగ్గరకు వెళ్ళి ఎంతో పరిచయం ఉన్న వాడిలా "పుస్తకాలు కొంటున్నారా అన్నాడు పలక రింపుగా దగ్గర నిలుచుని మాట్లాడుతున్నందుకు పులకరించిపోతూ.

నాలుగు కళ్ళు కలుసుకున్నాయ్.

ఆ రెండు జతల కళ్ళను వ.తో జత పరీక్షగా తిలకించసాగింది. రెస్పాన్స్ లేకపోయినా—రెస్పెక్ట్ ఉట్టిపడేలా చిన్నగా నవ్వి—చూపులు సునీత వేపు

## ఎడారిలో వరద

మృత్యువును జయిస్తున్నాను ఈ అమృత క్షణాలను తాగుతూ
గగన తలంపైనుంచి నా తలపై రాలుతున్న పొన్నపూలు
మౌన రస గీతాలతో అభిషిక్తుణ్ణి చేస్తున్నాయి నన్ను అమరుణ్ణయి
పోతున్నాను

నేను జీవితకాలం పొడుగునా నడచి వచ్చిన యోజనాల దూరం
ఓ జ్ఞాన గ్రంథమై పసిపాపలా బోసినవ్వులతో
జీవితాన్ని ప్రవచిస్తోంది
మసక వెలుతురులో....అనంత రాత్రిలో...నీకోసం నిరీక్షించి నిరీక్షించి
కళ్ళలో నక్షత్రాలతో ఎదురు చూచి ...వెనుదిరిగిన రోజు
నాలో ఇన్నాళ్ళూ ఎక్కడ దాగి ఒదిగున్నాయో ఈ ప్రణయాగ్నులు....
ప్రణయాగ్నులు

గుండెలోనుంచి దూకి కాలు న్నాయి ప్రపంచాన్ని—
ఎడారి కొకి వరద వచ్చినట్లు
నాలోకి ఈ మహాశూన్యం వస్తుందని ఈ క్షణందాకా తెలియదే
అయినా తపించే ఈ నేల ఒక్క వాన చినుకుతోనే సంతృప్తమైనట్టు
నేను నా హృదయాన్ని తాకే నీ రసస్పర్శతో మేఘంలో నీరులా
నీలో ఒదిగిపోతా—

- రామా చంద్రమౌళి

విచ్చి—షాపువాడిని ఉద్దేశించి—''రెండొందల పేజీల పుస్తకం ఒకటి బెస్ట్ క్వాలిటీది కావాలి'' అన్నాడు బాచి. ఈలోగా వాళ్ళిద్దరూ షాపు బయటకు నడిచారు—పెద్ద పుస్తకాల దొంతరను గుండెలకు అదిమేసుకుంటూ.

బాచి ప్రాణం ఉసూరుమంది.

ఆ పుస్తకాల్లో ఒక కాగితం ముక్కయినా కాలేక పోతినే—అంటూ వాపోయాడు.

షాపులోనే దిగాలుగా నిల్చున్న బాచికేసి ఆశ్చర్యంగా సునీత తన మెరిసే కళ్ళతో వెనుతిరిగి చూసింది. బాచి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

ఆ తర్వాత్తర్వాత బాచి సినిమాటిక్‌గా కిరాయి రౌడీలను సునీత, గీతల వినోదకు ప్రయోగించి—వారి బారినుండి సునీత, గీతలను రక్షించడంద్వారా వారి దృష్టిలో తను మంచివాడుగా రూపొందాలని ప్రయత్నించి, ఒక్క సునీత దృష్టిలో మాత్రమే మంచివాడుగా చెలామణి చేసుకోగలిగాడు బాచి.

పది మంది రౌడీలను మట్టి కరిపించిన బాచిని అభినందించడం పోయి— ఈ హఠాత్సంఘటనకు కారకుడు బాచి కాడు గదా—అన్న అనుమానంతో బాచి ప్రతి చర్యను నిశితంగా పరిశీలించడం అలవాటు చేసుకుంది గీత.

ఆ రోజునుంచి... కాదు, కాదు, ఆ క్షణంనుంచి బాచి, సునీత బజారుకి వెళ్ళితే బజారుకి—సినిమాకు వెళ్ళితే సినిమాకు మనిషివెంట నీడలా అనుసరిస్తూ, ఒక శుభ ముహూర్తంలో ఆమె అనుగ్రహానికి పాత్రుడైపోయాడు తను. ఆమె ఎక్కడకు వెళ్ళితే అక్కడకు మహాప్రసాదంలా రెక్కలు కట్టుకుని గాలిలో ఎగురుతూ పోసాగాడు.

తన ప్రతి చర్య గోపి గమనిస్తూ, పర్యవసానం ఎలా ఉంటుందో అని బాధపడసాగాడు. కిరాయి రౌడీల కథనం పసిగట్టి బాచి ప్రవర్తనను అసహ్యించుకోకుండా ఉండలేకపోయాడు గోపి.

* * *

ఒక రోజు సాయంత్రం యథాప్రకారంగా బాచి, గోపీలు ఫోటో స్టూడియో దగ్గర నిల్చుని మాట్లాడుకుంటున్నారు.

అంతలోనే కుచ్చిళ్ళు కాళ్ళకు అడ్డం పడకుండా ఆదో రకమైన ఒయ్యారంతో ఒడిసి పట్టుకుని సునీత, గీత నడచి వస్తుండటం బాచి గమనించాడు.

వాళ్ళు దగ్గరగా వచ్చినప్పుడు—''మరీ చూసీ చూడనట్లు ఉండటం ధర్మమా?'' అన్నాడు బాచి.

గోపి విస్తుపోయాడు.

''దేనికైనా సమయం—సందర్భం — తెగింపు ఉండాలే!'' సునీతతో సీరియస్‌గా గీత అంటూ బాచి ముఖంలోకి విసుగ్గా చూసింది.

ఈసారి విస్తుపోవడం బాచి వంతయింది.

వాళ్ళు కొంచెం దూరం అవగానే గోపి విసుగ్గా అడిగాడు.

'బాచీ! ఏమిట్రా నీ ధోరణి! నాకేం అర్థం కావటంలేదు.''

బాచి మందహాసం చేస్తూ చెప్పాడు. ''ఇంకా కథ రసకందాయంలో పడ్డదురా! అందుకే ఆ గీతలా కామెంట్ చేసింది. ఆఫ్‌కోర్స్ గీతన్నట్లు దేనికైనా సమయం—సందర్భం ఉండాల్లే! అలాగే ఇలాంటి వ్యవహారాల్లో కాస్త తెగింపుకూడా ఉండాలి!''

''బాచీ! కథంటున్నావ్! రసకందాయం అంటున్నావ్!?... ... దీన్నిబట్టి ఆలోచిస్తే నీ వెలాంటి పరిస్థితిలో ఇరుక్కున్నావో అర్థం చేసుకోగలను. అందుకే మళ్ళీ చెబుతున్నాను—జాగ్రతగా విను. నీవు కొట్టాలనుకుంటున్నది ఏనుగు కుంభస్థలాన్ని. ఏమాత్రమైనా గురి తప్పావో అధఃపాతాళమే జాగ్రత్త! మనకు ఎలాంటి వాళ్ళ జోలికి పోవడం అంత మంచిది కాదు.''

గోపి ఎంత గొంతు చించుకున్నా బాచి పట్టించుకోలేదు.

ఆ రోజంతా బాచి బుర్ర విపరీతమైన ఆలోచనలతో వేడెక్కిపోయింది.

తెగింపు ఉండాలా?...ఎలా తెగించడం?...అయినా ఆ కామెంట్ చేసింది బుగ్గవిరాచి పుట్టుకొచ్చిన సునీత అయితే ఎంత బావుణ్ను?... అయినా తన పిచ్చిగానీ, ఏ ఆడదైనా ధైర్యంగా తెగించమంటుందా?... బహుశా గీత చేత సునీతే అలా అన్పించి ఉంటుంది. అంతే!?... వాళ్ళు దగ్గరయేసరికి తను కామెంట్ చేస్తాడని ఊహించుకుని దానికి ముందే రెడీ అయ్యారన్నమాట!?...

'అలా ఎందుకనుకోవాలి?నీ కామెంట్‌ని పట్టించుకోలేదని వాళ్ళ హాస్యానికి సంబంధించిన మాటలే ఆ తెగింపు... ఉండాలి—అన్నారని అని ఎందు


10 దినముల ఉచిత పరీక్ష

మహారాజా 4 బాండ్ల ట్రాన్సిస్టర్‌ను ఇండియాలో ఎక్కడైనా మీ ఇంటికి నెలసరి రు. 10/- ల సులభ వాయిదాల మీద తెప్పించుకొనండి.



2 సంవత్సరములు గ్యారంటీ

వెల రూ. 250/-.

వివరములకు హిందీ లేక ఇంగ్లీషులోమాత్రమే వ్రాయండి.

MAHARAJA ELECTRONICS (AP)
17, M. R. Park, New Delhi-110018



తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగుల నుండి ప్రశంసలు అందినవి. ఇటువంటి ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవటం మొదలవుతుంది. మరియు శీఘ్రంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. ఇలా వేలకొలది రోగులు ఈ మందు వల్ల విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా ఏ రోజు వెంట ఉంటారు ఒక్కసారి వాడి చూడండి ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)



ఇవి మనఇంట్లో ఉండాలి

మనకి మనఇంట్లోవారికి ఏవోరోగాలు వస్తుంటాయి. వచ్చిందిఏరోగమో తెలుసుకోవటానికి ప్రతిరోగానికి రోగలక్షణాలు,వాటిని తక్కువఖర్చుతో నయంచేసుకోవటానికి ఐదురకాలప్రఖ్యాతవైద్యులు,ప్రతిరోగానికి,ఇంగ్లీషు,ఆయుర్వేద,హోమియో,ప్రకృతి,మూలికామందులు అందరికితెలిసేలా "ఐదువైద్యవిధానాలు" అనే తెలుగుపుస్తకంలో వ్రాశారు.అవన్నీ షాపులలోదొరికే మందులే.ఇదుంటే ఇంట్లో 5 గురువైద్యులున్నట్లే.అందరు మెచ్చుకొంటున్న మంచివైద్యపుస్తకం. 427 రోగాలవిముక్తి మార్గాలున్నాయి. వెల రూ. 20.

ఆహారవైద్యము:-వివిధ ఆహారాలలో వివిధమందులు సహజంగా ఉన్నాయి.ఏరోగానికి ఏఆహారం రుచిగా తింటూ నయంచేసుకోవచ్చునో అందులో అనుభవంగలవైద్యులు,తెలిపిన వివరాలన్నీ ఇందులో ఉన్నాయి.రూ.14

మూలికావైద్యము:-మిరియాలు,అల్లం,వెల్లుల్లి మొదలైన మూలికలన్నీ మనింట్లోనేఉంటాయి. వీటినిఏరోగానికెలా వాడాలో వాటివైద్యులు తెలిపిన వివరాలన్నీ ఉన్నాయి.ఖర్చులేకుండా రోగాలన్నీనయంచేసుకోవచ్చును.రూ.14

పైధరలు పోష్టుఖర్చులతోసహా ఉన్నాయి.పైమూడుపుస్తకాలు ఒకేసారికొంటే పోష్టుఖర్చుతోసహా రూ.36 లకే పంపబడును.దేశసేవప్రచురణలు, 5/3 ఆర్.టి,పంజాగుట్టకాలని,హైదరాబాదు-4 కు ఉత్తరంవ్రాస్తే మీకు కావలసిన పుస్తకాలు వి.పి. పోష్టుద్వారా వెంటనే పంపబడును. మర్చిపోకుండా ఇప్పుడే వ్రాయండి.

కావకూడదు?' బాబిగాడి వంక చూసి హేళనగా ఎదురు ప్రశ్న వేశాడు.

"ఛట్! అలా కానేకాదు. నే కామెంట్ చేసిన తర్వాతే ఆ గీత అలా ఎందుకుంటుంది? అందునా నావేపు అంత సీరియస్‌గా అయిష్టంగా ఎందుకు చూస్తుంది? సందేహం లేదు. నన్ను చూసే తనలా కామెంట్ చేసింది" అంటూ ఆ మనిషి నోరు నొక్కేశాడు బాబి—విషయాన్ని తనకు నచ్చిన కోణం లోంచి మాత్రమే ఆలోచిస్తూ.

## మానవత్వం

ఎవ్వరికీ భయపడకు
నిటారుగా నిలబడు
పేదనైనా గౌరవించు
హీన దృష్టితో చూడకు.

మానవత్వం లేనివాడు
ఎంతటి గొప్పవాడయినా
భీతి చెంది ఊరుకోకు.
ఎదురు నిలచి పోరాడు.

మానవత్వం ఉన్నవాడు
పేదవాడే కాని గాక
అంతస్తు భేదం చూడకు
దైవంలా పూజించు.

పరుల కష్టం, పరుల దుఃఖం
నీవిగానే భావించు —
ఆ పశువు కాని, పాము కాని
జాతి భేదం మనకొద్దు.

నాడు రాముడు నరుడు కాదా
నేడు ఆయన దేవుడు
ఎదుటి మనిషిని మనిషిగా
చూశాడు రాముడు మనసుతో
అందుకే ఆనాటి నరుడు
నేడు మనకు దేవుడు.

గోవర్ధనగిరి శ్రీరాములు

ఈసారి సునీత ఒంటరిగా కనిపిస్తే వదిలేయకూడదు. తెగించాలి. తెగించి... అంటూ ఆగిపోవడమెందుకు?... తెగించి తన గుండె ప్రేమజ్వాలలతో దహించుకుపోతున్నట్లు ఎంతో నమ్మకం కలిగేలా చెప్పాలి! ఆ అందాల వెన్నెలి హృదయ సీమలో ప్రేమ సామ్రాజ్యం నెలకొల్పాలి.!!...

ఆ ప్రేమ సామ్రాజ్యానికి అధిపతి తనే కావాలి!!!

ఆ రాత్రి తీయని కలలతో గడిపేశాడు బాబి. ఆ తీయని కలల వెనుక అయోమయంలో అర్థవంతంలాగ ఫక్కుమంటూ దూరంగా—శిలలా మూగవు సింహాల బుర్రలు కన్పించక పోలేదు.

ఆ తర్వాత రాత నుంచి బాబి కాటన్ బట్టల్లోంచి అడుగు తీసి అడుగు వేసి పాలిస్టర్ టెరీకాటన్ బట్టల్లోకి మారిపోయాడు. మాట్లాడుతూనే వ్రేలి అంచులతో తలను సరిచేసుకోవడం—ఎప్పుడూ నవ్వుతూ కన్పించడం—కళ్ళలో తళుక్కు నింపుకోవడం ప్రారంభించాడు.

ఆలానే సునీత కూడా బాబిని లైకింగ్‌గా చూడ్డం అలవాటు చేసుకుంది. అవకాశం వచ్చినప్పుడల్లా మాట్లాడ్డం ప్రారంభించింది. గీత నీడలా సునీత చర్యల్ని గమనిస్తూంది.

బాబితో గోపి ఒక రోజన్నాడు—మరోసారి హెచ్చరించాలన్న ఉద్దేశంతో—"రోజులన్నీ ఒకేలా ఉండవురా! గేలం పూరికే నీళ్ళలో పడేస్తే ఎంత చిన్న చేపైనా కొక్కానికి తగులుతున్న విషయం గుర్తుంచుకో. అయినా నీ వెలాంటి ఎర చూపినా సునీత విషయంలో మాత్రం లాభం లేదు. చూస్తూ చూస్తూ ఆ ముకుందంలాంటి వాళ్ళ జోలికి పోవడం చాలా ప్రమాదం. జాగ్రత్త!"

బాబి ఆలవోకగా నవ్వుతూ అన్నాడు: "గోపీ ఆ మాత్రం నాకు తెలియదనుకుంటున్నావా? ఇలాంటి విషయాల్లో నాకింతవరకూ బొరుసనేది పడనేలేదు ఈసారి కూడా బొమ్మే పడుతుంది చూస్తూండు. నే వేసిన గేలం సునీతనే చేంగురించి, ఆ చేపను పట్టాలంటే గీతను ఎరగా ఉపయోగించుకోవాలి. సునీతకు అంతో ఇంతో సదభిప్రాయం నా మీదుంది. తన ప్రవర్తన ద్వారా మనకు తెలియవస్తూంది కదా? ఆమె ప్రతి చర్య గీత సీరియస్‌గా గమనిస్తూందన్న విషయం నాకు బాగా తెల్సు. ఈ గమనించడం కొన్నాళ్ళకు ఏమవుతుందో చెప్పగలవా నీవు?..."

గోపి అయోమయంగా బాబి ముఖంలోకి చూస్తూండిపోయాడు. బాబి నవ్వుకుంటూ మళ్ళీ చెప్పసాగాడు.

"ఆ గమనించడం క్రమేపి అసూయగా మారుతుంది. ఆడదాని ప్రతి చర్య జాగ్రత్తగా గమనిస్తే భవిష్యత్తుని నిర్ణయించడంగాని ఊహించడంగాని ఏమంత కష్టంకాదు. సునీత నాతో చనువుగా మాట్లాడ్డం గీతకు పసేమిరా ఇష్టం లేదన్న సంగతి ఆమె వైఖరినిబట్టి అర్థం అవుతోంది. గీతకు తన ప్రవర్తన ఇష్టం లేదన్న సంగతి సునీతకు కూడా తెలియకపోదు—

"ఇకమీదట సునీతను కాకుండా గీతను ఇష్టంగా చూడ్డం ప్రారంభిస్తాను. అవకాశాన్ని కల్పించుకుని ఆమెతో సునీత చూసేలా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తాను. గీతకు—సునీతకు అభిప్రాయభేదాలు కల్పించి ఒకరిపై ఒకరికి అసహ్యం కలిగేలా చేస్తాను. ఎట్ ద సేమ్ టైమ్ నేనంటే ఒకరికి మించి ఒకరికి ఇష్టం కలిగేలా చేస్తాను. ఆలా చేయగలిగినప్పుడు ఎప్పుడూ నీడలా వెన్నంటి ఉండే గీతను సునీతకు దూరంగా ఉంచడం—సునీతను సునాయాసంగా అందుకోగలగడం—సునీత లేనప్పుడు గీతతో ఖుషీ చేయడం జరిగే పనే!—

"నాణెం...కి ఇరుప్రక్కల బొమ్మ బొరుసున్నట్లు ప్రస్తుతం నా ప్రేమ అనే నాణెని గీత—సునీతలు బొమ్మ—బొరుసులు. ఈ ఆటలో బొమ్మయినా


మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే సంతానం చెందని సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జునమూలిక కుటీరం
రైల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

మా ఆయుర్వేద చికిత్స మచ్చలను తొలగిస్తుంది. మా ఔషధాలను క్రమం తప్పకుండా వాడటంతో చాల కొద్దికాలంలోనే మచ్చ రంగు మారింది. మీరుకూడ మా చికిత్సను తప్పక పరీక్షించాలి. ఒక బుడ్డీ మందు ఉచితంగా ఇవ్వబడుతుంది. వెంటనే వ్రాయండి

Gautam Chikitsalaya (SDP)
P. O. Katrisarai (Gaya)

ఉన్నత ప్రమాణపు పుస్తకాలు
అనేక లక్షల మంది ఎంచుకునేవి
గల్ఫ్ సర్వీస్ సమాచార గైడు 35/-
రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు 35/-
టి.వి. సర్వీసింగ్ మెడ్ ఈజీ 20/-
300 కుటీర పరిశ్రమల గైడు 30/-
సెక్స్ అట్లాస్ (యు.ఎస్.ఏ ప్రచురణ)-
15/ పడక గదిలో 68 రంగుల ఫోటోలు
15/- పురుషుడు స్త్రీని వశపరచుకునే-
విధానం 15/- కామ సూత్రాలు -
(వాత్స్యాయన) 15/- కోక శాస్త్రం -
(112 బొమ్మలతో) 15/- 144 రహస్య-
కెమెరా ఫోటో ఆల్బమ్ 30/-
Packing & Postage Extra- 4/-
Raj Kamal Prakashan
( ) ALIGARH-35

## ఇంకా పొడుగు ఎదగండి

2'' — 8''



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి. ఆరోగ్యవంతులు కండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంత మాత్రం లేదు. వివర ... హిందీలో గాని తెలుగులో గాని ఉచితం.

**New C. T. Hospital (CAP)**
806, Dr. Mukerjee Nagar, Delhi-9.



## డా॥ పి. వి. కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)

వివాహము చాలించా వేయ నవసరము లేదు. దుర్బలత మూలముల కలిగిన నరముల బలహీనత, ముఖ్యాంగములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చేయబడును ...

## రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్: 700.



స్థాపితం 1936. ఫోన్: 516

## శ్రీ స్వదేశీ ఆభరణములు

22 క్యా. బంగారుకవరింగ చేయబడినవి.



## శ్రీ స్వదేశీ గోల్డు కవరింగ్ వర్క్సు
... చింతలపూడి ... మచిలీపట్నం-2.

బ్రాంచీలు: విజయవాడ, భీమవరం, గుడివాడ, కాకినాడ, రాజమండ్రి, హైదరాబాద్, విజయనగరం, తణుకు, తుని...



ఉచితము ఉచితము ఉచితము

## తెల్లమచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే తెల్లమచ్చల రంగు శీఘ్రంగా మార మారంభిస్తుంది. ఒకసారి యత్నించి చూడండి. ఒక ప్యాకెట్ ఉచితము. ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి.

**MRITUNJAYA AUSHDHALAYA (AW)**
**P.O. Katri Sarai (Gaya)**


బోరుసైనా నాకు ఒక్కటే!... ఇలాంటి ఆటల్లో నాకెప్పుడూ బొమ్మలే పడుతూంటాయ్. ఒకవేళ బొరుసులు పడినా చాయిస్ ఉంటుంది గనుక మరేం ఫర్వేదు."

బాచి తన అంతరంగాన్ని ఎంతో మనాయాసంగా గోపీ ముందుంచినా—గోపికి అంతా అయోమయంగా తోచింది. బాచి ఆలోచనలు ఎందుకింత వంకరగా ఉన్నాయ్!?—అంటూ వాపోయాడు. ఆశ్చర్య పోయాడు.

■ ● ●

"గీతా!" పిచ్చెక్కినట్లు అరిచింది సునీత.

తన నుండు దోషిలా వేల చూపులు చూస్తూ విలపించింది గీత.

"గీతా! విన్నే! మాట్లాడవేం ... నీవు చేసిన దేవిటో గుర్తించావా?"

అప్పటికీ గీత పెదవి విప్పలేదు.

తిరిగి సునీతే అంది. "ఛీ! ఛీ! నువ్వింత నీచ స్థితికి దిగజారిపోతా వనుకోలేదు. ఈ విషయం నలుగురికీ తెలిస్తే ఎంత అప్రతిష్ట!? ... ఎంత తలవంపులు!? ... నిన్ను మా ఇంట్లో ఉంచుకున్నందుకు నాన్నగారి పరువు, ప్రతిష్ట లేం కాను? ముందూ, వెనకా ఆలోచించకుండా ఎంత పన్జేశావ్?"

గీత వంచిన తలెత్తకుండా మౌనంగా ఉండి పోయింది.

"అసలు తప్పంతా నాదే! ఈ మధ్య మన్మథనితో మాట్లాడ్డం — గోపీ, నీవు, అతను కలిసి తిరగడం చూసి కూడా నిన్ను హెచ్చరించకుండా ఉండటం నాదే పొరపాటు. నీ తిరుగుళ్ళకి ఆదిలోనే అడ్డు తగిలి ఉంటే ఇప్పుడింత అనర్థం జరిగి ఉండేది కాదు. నీ స్వార్థంకోసం అతనిమీద ఎన్నో లేనిపోనివి కల్పించి చెప్పావు! నీ మాటల్ని నమ్మి నిజంగా భాస్కర్ అలాంటివాడేనా అనుకున్నాను. నీ మాటల్ని నమ్మిన నన్ను వంచించి చివరకు నీవే మోసగా పడ్డావ్. నన్ను వంచించినందుకు నాకేం బాధ లేదు. పెళ్ళి కాకుండానే నీ పరిస్థితి ఇలా అయినందుకే నా బాధంతాను."

అంతవరకూ మౌనం వహించిన గీత పెదవి విప్పకుండా ఉండలేకపోయింది.

"అక్కా, నీ వనుకుంటున్నట్లు ఆ భాస్కర్ సుగుణాల రాశి కాడు. అతనికి ప్రేమంటే ఏమిటో కూడా తెలియదు. దాని విలువ అంతకన్నా తెలీదు. భాస్కర్ గురించి నాకు తెల్సిన విషయాలు నా స్వార్థం గురించి కాదు నీకు చెప్పింది. అతని గురించి నే నేమీ కల్పించి చెప్పలేదు నీకు. అతనంటే ఎప్పుడూ నాకు మంచి అభిప్రాయం లేదు. మొదట్లో అత నెవరో కూడా నీలాగే నా క్కూడా తెలియదు. కాని నీ మీద నా కున్న అనురాగం, అభిమానం, ఆత్మీయతలే అతని గురించి తెల్సుకునేలా చేశాయ్.

"గోపీ, భాస్కర్‌లు స్నేహితులన్న విషయం నీకు తెలియంది కాదు. వారిద్దరూ స్నేహితులైనా వారి భావాలు, ఆలోచనలు విభిన్న ధ్రువాల్లాంటివి. నే నీ వూరికి రాక ముందు నుంచీ గోపి నాకు బాగా తెల్సు. మా స్నేహంలో ఆత్మీయత, అనురాగం పెరిగి ఒకరిని విడిచి ఒకరం ఉండలేనంతగా చేశాయ్. గోపీ మా వూరి వాడు. తను ఉద్యోగం చేస్తూ ఇక్కడే వాళ్ళ బంధువుల ఇంట్లో ఉండి పోవడం వల్ల— చదువు నెపంతో అన్ని వివరాలు ముందుగానే ఇద్దరం కలిసి అనుకున్న తర్వాతే నే నీ వూరు రావడం జరిగింది. గోపీ, భాస్కర్‌ల స్నేహం మూలంగానే గోపీ ద్వారా భాస్కర్ గుణగణాలు — ఆలోచనల ధోరణి నాకు తెలిసే అవకాశం కలిగింది—

"నిజానికి నన పరిచయంకోసం — భాస్కర్ కిరాయి రౌడీలను మన మీద ప్రయోగించినా ఆ కథనంలో నీకు నమ్మకం కుదరలేదు. అలాంటి భాస్కర్ వలలో నే నెలా పడతా ననుకున్నావ్? అలాంటి లోఫర్ మాయలో పడి నే నెలా కాలు జారానని వూహించావ్? ..."

సునీత ఆశ్చర్యంగా వినసాగింది.

గీత మళ్ళీ చెప్పడం ప్రారంభించింది:

"మా పెళ్ళి ఇటు మా వాళ్ళకి గాని — అటు వాళ్ళ వాళ్ళకి గాని ఇష్టం లేకపోవడం వలన మా ప్రేమను పెద్దల అభిప్రాయానికి బలి పెట్టుకోలేక చివరకు ఒకానొక పరిస్థితిలో తప్పనిసరై మా తొందరపాటుని కప్పిపుచ్చుకునేందుకు రెణ్ణెల్ల క్రితమే మేము 'రిజిస్టర్' మ్యారేజి చేసుకున్నాం. ఈ విషయమంతా నీకు చెప్పాలని ఎన్నోసార్లు అనుకున్నా. నా కా అవకాశం రాలేదు. కారణం — ఈ మధ్య నీ ఆలోచన లెప్పుడూ ఆ భాస్కర్ చుట్టూ పరిభ్రమిస్తుండటమే! గోపీద్వారా భాస్కర్ అసలు స్వరూపం అర్థం చేసుకున్న నేను వాడి బారి నుండి నిన్ను తప్పిద్దామని విశ్వ ప్రయత్నం చేశాను. నా మాటల్ని నీవు పట్టించుకోక వాడి మీద నాకు లోపల ఏదో ఉందన్న అభిప్రాయం వెలిబుచ్చి నాకు దూరంగా ఉండసాగావ్!

"మా పెళ్ళికి పెద్ద దిక్కు — ముఖ్యసాక్షి భాస్కరే కావడం వల్ల తను కావాలని పలకరించినప్పుడు మాట్లాడకపోతే బావుండదని తప్పనిసరై నే నతనితో మాట్లాడుతున్నాను. అప్పుడప్పుడు ముగ్గురం కలిసి సినిమాలకు, షికార్లకు కూడా వెళ్ళాం. భాస్కర్ మా పెళ్ళికి సహాయం చేసినా ... స్వార్థంతో కూడింది. అందువల్లనే ఇప్పటికీ తన పై నాకు సదభిప్రాయం లేదు. మనిద్దరి మధ్య కలతలు రేపి తను వినోదం పొందా లనుకున్నాడు. ఈ విషయం నీ కిదివరకే చెప్పినా, నీవు పట్టించుకోలేదు.

"మా విషయం ఇక దాచిపెట్టినా దాగదు. నేం చేసింది తప్పో ఒప్పో నువ్వే నిర్ణయించు. భాస్కర్ తన స్వార్థంకోసం మనతో ఒక ఆట ఆడా లనుకున్నాడు. కాని ... నేనుమాత్రం తన ఆట కట్టించి నిన్నాతని బారి నుండి కాపాడాలని ప్రయత్నించాను. నీ విషయంలో నేను కల్పించుకున్నందుకు తప్పయితే క్షమించు" అంటూ గబ గబా అక్కడ్నుంచి ప్రక్క గదిలోకి వెళ్ళిపోయింది గీత.

విశాలమైన వరండాలో గజిబిజిగా ఉన్న మాడర్న్ ఆర్ట్ కార్పెట్ మీద ఒంటరిగా నిల్చున్న సునీత పమిట గాలికి జారిపోయినా కూడా అలానే నిస్తేజంగా, నిర్లిప్తంగా శూన్యంలోకి చూస్తుండి పోతే— తన హృదయ కవాటాల్ని తెరుచుకుని లోన ఒక స్థానాన్ని ఆక్రమించుకోవడంకోసం తాపత్రయ పడుతున్న భాస్కర్ అనే 'బాచి' మూర్తి ఆమె హృదయ కవాటాలు శాశ్వతంగా మూసుకుపోగా, దిక్కుదిక్కుమంటూ తన ప్రేమ అనే నావేనికి ఇటూ, అటూ బొరుసులే ఎదురై వందుకు వాపోతూ ఎక్కడికో పారిపోయింది. ✱